తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం 6 జూన్ 2025 | పేజీలు : 08
Follow :



సెక్షన్ అధికారి సుధాకర్, జూబ్లీహిల్స్ సర్కిల్ -18

*దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నారన్న సామెతను ఖైరతాబాద్ సర్కిల్-18 పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు అక్షర సత్యం చేస్తున్నారు. నిబంధనలు పాటించకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తూ టౌన్ ప్లానింగ్‌లోని కొందరు అడ్డదారిలో కోట్లకు కోట్లు ఆర్జిస్తూ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని అక్రమ నిర్మాణాల అడ్డాగా మార్చేశారు. కొన్నిచోట్ల ఎలాంటి అనుమతుల్లేకున్నా శరవేగంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు చూస్తే ఎవ్వరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.. ఈ తతంగాలు తోడ్పడుతున్నది ఎవరు..? ప్రోత్సహిస్తున్నది ఎవరో ఎవరినడిగినా ఇట్లే చెప్పేస్తారంటే అతిశయోక్తి కాదు..!*

# సుధాకర్ కాదు...
# బకాసురుడు!!

- సర్కిల్-18 సెక్షన్ ఆఫీసర్ సుధాకర్ ఘనకార్యం ఇదీ..!
- వీఐపీల ఇలాకాలో అక్రమ నిర్మాణాల జాతరే జాతర
- జీహెచ్‌ఎంసీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న వైనం
- అక్రమ కట్టడాలకు సలహాలిస్తూ అనతికాలంలోనే కోట్లకు పడగ

## ముగ్గురు ప్రైవేటువ్యక్తులను నియమించుకొని అక్రమ వసూళ్ళు

**ఖైరతాబాద్, జూన్ 05 (జనంసాక్షి) :**
'నోటీసులు ఇవ్వాలి.. హియరింగులు పెట్టాలి.. డిసి కళ్ళకు గంతలు కట్టాలి.. ఆ తరువాత అక్రమ నిర్మాణదారులతో చేతులు కలపాలి' ఇదీ సర్కిల్ -18లో సెక్షన్ అధికారి సుధాకర్ ఆడిందే ఆట పాడిందే పాట. అక్రమ నిర్మాణదారులు పడేసే లంచాల మత్తులో తానో ప్రభుత్వ ఉద్యోగినన్న సంగతి మరిచిపోయి లంచాలే పరమావధిగా వ్యవహరిస్తున్నాడు. జిహెచ్ఎంసి ఖజానాకు దక్కాల్సిన ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణదారులకు ప్రధాన సలహాదారుడిగా మారుతున్నాడన్న ఆరోపణలు బలంగా వినబడుతున్నాయి. జూబ్లీహిల్స్ సర్కిల్ -18లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలకు తనో 'పెద్దగా' ఉంటున్న ఫలితంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, షేక్‌పేట్, బృందావన్ కాలనీ, సబ్జా కాలనీ తదితర ప్రాంతాల్లో వేల సంఖ్యలో అక్రమ నిర్మా ణాలు పుట్టుకొచ్చాయి. ఫలితంగా కొన్ని అక్రమ నిర్మాణాల వ్యవహారం పట్ల పలువురు బాధితులు కోర్టులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొన్నది. సర్కిల్-18 పరిధిలోని సెక్షన్ అధికారి వచ్చిన అనతికాలంలోనే కోట్లు దండుకున్నట్లు విశ్వసనీయమైన సమాచారం? నిర్మాణాల వ్యవహార పాలక మండలి నుంచి కమిషనర్ వరకు తెలిసినా మౌనంగా ఉంటున్న ఘటనలు లెక్కకు మించి ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ప్రభుత్వాధినేతలే అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రభుత్వస్థలాలే కాకుండా ప్రయివేటు స్థలాల్లో కూడా దౌర్జన్యంగా అడ్డగోలుగా నిర్మాణాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా సర్కిల్ -18లోనే వినిపిస్తుండటం గమనార్హం.

### అనుమతుల్లేకున్నా అడ్డగోలుగా..

అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాల్లో ఎలాంటి సెట్ బ్యాక్, సెల్లార్ పార్కింగ్‌లు లేకుండా అడ్డగోలుగా అంతస్తులపై అంతస్తులు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని తానే అన్నట్టుగా పోకడలకు పోతున్న అధికారి టౌన్ ప్లానింగ్ అంటేనే ఒక కంపు కేంద్రంగా మార్చేశాడు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5లో రోడ్డు కటింగ్ ఉన్నప్పటికీ హెచ్ఎంఆర్ వాళ్లు ఎన్ఓసీ ఇవ్వకముందే జీహెచ్ఎంసీసి నుంచి పర్మిషన్ పొందారు. గత సెక్షన్ అధికారి కిరణ్, ఏసిపి రాజ్ కుమార్ నిర్వాకం వల్ల ఈ బిల్డింగ్‌కు అనుమతులు వచ్చాయి. అయితే ఇప్పుడున్న సెక్షన్ అధికారి సుధాకర్ ఆపాల్సిందిపోయి, ఆ బిల్డింగు యజమాని ఇచ్చిన డబ్బులకు కక్కుర్తిపడి దగ్గరుండి మరీ నిర్మాణం చేయిస్తున్నారు. ఇదొక్క ఉదాహరణ సదరు అధికారి అసలు రూపాన్ని తెలియజేస్తోంది. ఇలాంటి కనిపించని ఎన్నో ఘటనలు, సందర్భాలు కోకల్లలు. ఈ విధంగా జిహెచ్ఎంసికి పూర్తిస్థాయిలో చెడ్డపేరు తెచ్చేందుకు నానా తంటాలు పడుతున్న సదరు 'పెద్దమనిషి'.. వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే తన జేబులు దండిగా నింపుకోవడంలో పోటీపడుతున్నాడు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకొని మరీ అక్రమ వసూళ్ల దందాకు బరితెగించాడు. ఇలాంటి అధికారిపై జిహెచ్ఎంసి కమిషనర్ శాఖాపరమైన చర్యలు తీసుకొని అవినీతి అక్రమాలకు తావులేదన్న గట్టి సందేశాన్ని ప్రజలకు అందించాలని, శాఖాపరమైన విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.



బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో ఓల్డ్ భవనంపైన ఎలాంటి పర్మిషన్ లేకుండా మూడంతస్తుల నిర్మాణం



బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో ఓసి పొందిన తర్వాత భవనంపైన మరో అంతస్తు నిర్మాణం



బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో మరో రెండంతస్తుల అక్రమ నిర్మాణం



జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5లో హెచ్ఎంఆర్ వాళ్లు ఎన్ఓసి ఇవ్వకముందుకే కాసులు పొంది పర్మిషన్ ఇచ్చిన ఈ భవనాన్ని ఆపకుండా అధికారుల అండదండలతో ఇప్పటికీ కొనసాగిస్తున్న వైనం



జూబ్లీహిల్స్ చిరంజీవి బ్లడ్ బ్యాంకు పక్కన ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న భవనం

## ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో విధించే నిబంధనలు సవరించాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
- ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో లబ్ధిదారులకు ఇబ్బందులు
- మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



**మోమిన్ పేట జూన్ 5 (జనంసాక్షి):** ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో విధించిన నిబంధనలను సవరించాలని మోమిన్ పెట్ మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ప్రభుత్వానికి సూచించారు. గురువారం మోమిన్ పెట్ మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లయితే అట్టి లబ్ధిదారులకు ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు, ఓసి, బీసీలకు 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో లబ్ధిదారుల సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించినట్లయితే, సొంత స్థలం లేకుంటే ప్రభుత్వమే లబ్ధిదారులకు స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం 40 గజాలలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని నిబంధనలను తొలగించి గ్రామీణ ప్రాంతాలలో విశాలవంతమైన ఇల్లు నిర్మించుకునేందుకు వీలుగా నిబంధనలను సవరించాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే రూపాయలను ఇవ్వాలని, మిగతా రూపాయలను లబ్ధిదారులు వేసుకొని ఇల్లు నిర్మించుకునే విధంగా వీలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎంకతల వెంకటయ్య, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నోముల వెంకటేశ్వర్లకు ప్రతిష్టాత్మక ఈసీజీ ఎక్సెలెన్స్ అవార్డు







**హయత్ నగర్, జూన్ 5 (జనంసాక్షి):** నవగ్రహ వన ప్రతిష్ఠ, ఇండో-యుకే గ్రీన్ డ్రైవ్‌లో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయ ప్రాంగణం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 వ సంవత్సరానికి ప్రముఖ విద్యావేత్త, మానసిక ఆరోగ్య ప్రచారకుడు, పర్యావరణ పరిరక్షణ కార్యకర్త డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకి (చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు) ప్రతిష్టాత్మక ఈసీజీ ఎక్సలెన్స్ అవార్డును గారెత్ విన్ ఓవెన్, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వారు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్-చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ తెలంగాణ, లక్ష్మీకాంతం ఐఏఎస్ (రిటైర్డ్) - మాజీ జెఈఓ టీటీడీ, ఎన్. లక్ష్మీ నరసింహాచార్యులు -ప్రధాన పూజారి యాదాద్రి, ఎం. హనుమంతరావు ఐఏఎస్- జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి లు హాజరైనారు. ఈ అవార్డును డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు కు విద్య, మానసిక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. వారు చరిత్ర పఠనాన్ని సామాజిక పరివర్త నానికి సాధనంగా మలిచారు. పాఠ శాలలు, కళాశాలలలో మానసిక ఆరోగ్య అవగాహన, పర్యావరణ విద్య, వాతావరణ మార్పు-నైతి కతలపై కొత్త పాఠ్యాంశాల అభివృద్ధి లో వారి క్రియాశీల పాత్ర పలు ప్రశంసలు అందుకుంది. హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న వెంకటేశ్వర్లను కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఈ అవార్డు వ్యక్తిగత కృషికి గౌర వం కలిగించడమే కాకుండా తల్లి భూమిని కాపాడ టం, మానసిక ఆరోగ్యం, పరిరక్షణ, మూల్యాధారిత విద్యను అభివృద్ధి చేయడం అనే సామూహిక బాధ్య తను గుర్తు చేసిందని వారు అన్నారు. ఈ వేడుకలో డాక్టర్ సునిత (సైకియాట్రిస్ట్), డాక్టర్ మురళీధర్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ ఆదిత్య (పెడియాట్రిషన్) వంటి ప్రముఖులకు అవార్డులు అందించబడ్డాయి.



## జీవ కోటికి మొక్కలే జీవనాధారం

- డాక్టర్ పి.సురేష్ బాబు




**హయత్ నగర్, జూన్ 5 (జనంసాక్షి):** "మొక్కల్ని నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం" ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ పర్యావరణం కాలుష్యం కావడం వలన అనేక రకాల సమస్యలు వస్తున్నాయని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యత గా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని వారు సూచించారు. జీవ కోటికి మొక్కలే జీవనాధారం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఏవో జయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఇ.యాదగిరి రెడ్డి, డాక్టర్. ఎస్. శారదా దేవి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. బి. నరసింహ, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ మధు, అధ్యాపకులు డాక్టర్. సుబ్రమణ్యం, డాక్టర్. శ్రీపతి నాయుడు, డాక్టర్. నాగరాజు, డాక్టర్ గీతా నాయక్, డాక్టర్ నాగేంద్ర, రమాదేవి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శశిధర్, డాక్టర్ వెంకటలక్ష్మి, విద్యాసాగర్, మల్లేష్, డాక్టర్ శేఖర్ డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ అవేస్, ప్రవీణ్, కృష్ణమోహన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, ప్రశాంత్, సుధాకర్, షరీఫ్ పాల్గొన్నారు.

## పద్మారం రెవెన్యూ సదస్సు పూర్తి

- తక్కువగా నమోదు అయిన దరఖాస్తులు



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి):** మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుపుతున్నారు. రెవెన్యూ అధికారులు ఈ సదస్సులను సజావుగా జరుపుతున్నారు ఇందులో భాగంగానే గురువారం నాడు పద్మారం గ్రామంలోరెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో 46 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని తాసిల్దార్ జగదీశ్వర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో ల్యాండ్ సర్వే నంబర్ మిస్సింగ్, పాస్ బుక్‌లో పేరు మార్పు. భూమిసరి చేయ దానికి, బుసర్వే కోసం అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయని అధి కారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాజు.సౌందర్య. కంప్యూటర్ ఆపరేటర్ చెన్నయ్య.స్థానిక రైతులు పాల్గొన్నారు.

## గ్రావ్టన్ మోటార్స్‌తో హైపర్ ఎలక్ట్రిక్ ఒప్పందం

**ఖైరతాబాద్, జూన్ 05 (జనంసాక్షి) :** వచ్చే 24 నెలల్లో 10 వేల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి గ్రావ్టన్ మోటార్స్‌తో ఒప్పందం కుదుర్చుకన్నట్లు హైపర్ ఎలక్ట్రిక్ సీఈఓ తల్లూరి సాయి రాహుల్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పరశురామ్ పాకాతో కలసి ఆయన మాట్లాడుతూ మేడ్ ఇన్ ఇండియా ఈవి ద్విచక్ర వాహనాల ఉత్పత్తి కోసం ఈ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. గ్రావ్టన్ మోటార్స్ భారత దేశపు తొలి పూర్తి స్థాయి ఈవీ టెక్నాలజీ కంపెనీగా గుర్తింపు పొందిందన్నారు.

## పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యత



**కేశంపేట్, మే 5 (జనంసాక్షి) :** పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కరుణాకర్ రెడ్డి మొక్కలు నాటారు. గ్రామ ప్రజలు తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి నాటిన మొక్కలను పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి , శేఖర్ రెడ్డి, నిరంజన్, తిరుపతి రెడ్డి , ముకుంద రెడ్డి , పోగుల నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ పోగుల యాదయ్య పాల్గొన్నారు.

### నాయకత్వంపై కురువ వెంకట

## రమణమూర్తి పుస్తకం ఆవిష్కరణ

**ఖైరతాబాద్, జూన్ 05 (జనంసాక్షి) :** ప్రముఖ టెడెక్స్ వక్త, కాస్మిక్ స్టోరీ టెల్లర్, హెూలిస్టిక్ హీలర్, ఎవేర్‌నెస్ కోచ్ అయిన కురువ వెంకట రమణ మూర్తి నాయకత్వంపై తాను రచించిన తాజా పుస్తకాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 'ఇన్‌స్పైర్, ఇంపాక్ట్, ఇగ్నైట్-లీడర్‌షిప్ ఈజ్ ఎ స్టోరీ, నాట్ ఎ టైటిల్' అనే ఈ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకత్వాన్ని వారసత్వం కాకుండా మానవత్వ కోణంలో పునర్నిర్వచించారు. ఈ పుస్తకంలో కురువ వెంకట రమణ మూర్తి నాయక త్వంలో సంప్రదాయంగా వస్తున్న మార్పులను సవా లు చేస్తూ బలమైన స్టోరీ టెల్లింగ్, లోతుగా ప్రతిబింబించడం, సజీవ అనుభవాల ద్వారా ఆయన పాఠకులకు ఓ బలమైన సందేశం ఇస్తారు.నాయకత్వాన్ని పొందే స్థానంలా చూడకూడదని, ఒక కథలా ఇముడ్చుకోవాలని చెబుతారు. కనిపిం చని, వినిపించని, లేదా తక్కువగా అంచనా వేసినట్లు భావించే ఎవరైనా ఇప్పుడు చర్య తీసుకోవాలని ఈ పుస్తకం చెబుతుంది.

## అనుమానస్పదంగా యువకుని మృతి

**షాబాద్, జూన్ 05(జనంసాక్షి):** అనుమాన స్పదంగా యువకుడు ఉరివేసుకొని మృతిచెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు యెట్లా ఎర్రవల్లి గ్రామానికి చెందిన నక్కలపల్లి గణేష్ (25) వృత్తి నిత్యా ప్రైవేట్ జాబ్. నిన్న సాయంత్రం ఇంటి నుండి వెళ్లి మరల ఎంతకు ఇంటికి చేరుకోకపోవడంతో అతని తల్లి నక్కలపల్లి మానెమ్మ. గణేష్ ఆచూకీ కొరకు బంధువులను, గ్రామస్తులను అందరిని సంప్రదించగా చివరకు ఊరి చివరలో గణేష్ బైక్ లభ్యం కావడంతో అక్కడికి వెళ్లి చూడగా చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని వేలాడుతు కనబడగా, వెంటనే షాబాద్ పోలీసులకు సమాచారం అందించి, గ్రామస్తుల సహాయంతో కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందినాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించిన అనంతరం మృతిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

### భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతులు

## భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవా

- సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**బొంరాస్ పేట,జూన్ 5(జనంసాక్షి):** మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ హాజరయ్యారు.రైతుల నుండి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఆరా తీశారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎన్కేపల్లిలో 9,తీర్మలాపూర్‌లో 0 దరఖాస్తులు రావడం జరిగిందని తహసిల్దార్ పద్మావతి తెలిపారు.శుక్రవారం తుంకిమేట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### థియేటర్లలోకి సర్వైవల్

## థ్రిల్లర్ జురాసిక్ వరల్డ్ వరల్డ్ రీబర్త్

**ఖైరతాబాద్, జూన్ 05 (జనంసాక్షి) :** జురాసిక్ వరల్డ్ త్రయం బిలియన్ డాలర్ల విజయం తర్వాత, ఐకానిక్ ఫ్రాంచైజీ కొత్త దిశలో తిరిగి ప్రాణం పోసు కుంది. యూనివర్సల్ పిక్చర్స్(వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ద్వారా పంపిణీ చేయబడింది) గర్వంగా జురాసిక్ వరల్డ్ రీబర్త్‌ను ప్రదర్శిస్తుంది. ఇది 30 ఏళ్లకు పైగా ప్రేక్షకులను ఉత్కంఠభరితంగా చేసిన ప్రియమైన సాగా యొక్క హృదయ స్పందన పరిణామం. దార్శనికుడు గారెత్ ఎడ్వర్డ్స్(రోగ్ వన్) దర్శకత్వం వహించారు. జురాసిక్ పార్క్ రచయిత డేవిడ్ కోప్ రాసిన ఈ సినిమాటిక్ దృ శ్యంలో ప్రపంచ సూపర్ స్టార్ స్కార్లెట్ జోహన్సన్, ఎమ్మీ నామినీ జోనాథన్ బెయిలీ, రెండుసార్లు ఆస్కార్ విజేత మహర్షలా అలీ, అంతర్జాతీయ ప్రముఖులు రూపర్ట్ ఫ్రెండ్ మరియు మాన్యుయెల్ గార్సియా-రుల్ఫో వంటి పవర్‌హౌస్ తారాగణం ఉన్నారు. జూన్ 4న విడుదలై జురాసిక్ వరల్డ్ రీబర్త్ ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి దూసుకు పోతుంది. కొత్త యుగం యొక్క గర్జనకు సిద్ధంగా ఉండండి. జురాసిక్ వరల్డ్ డొమినియన్ నాటకీయ సంఘటనల తర్వాత ఐదు సంవత్సరాల తర్వాత, రీబర్త్ ప్రేక్షకులను ఒక ప్రపంచంలోకి నెట్టివేస్తుంది. అక్కడ మిగిలిన కొద్దిమంది డైనోసార్‌లు మాత్రమే మారుమూల భూమధ్యరేఖ మండలాల్లో మాత్రమే మనుగడ సాగిస్తాయి. వాటి చరిత్రపూర్వ ఆవాసా లను అనుకరిస్తాయి. భూమి, సముద్రం, గాలి నుండి వచ్చిన మూడు అత్యంత భారీ జీవులు మానవ వైద్యంలో విప్లవాత్మక మార్పులు చేయగల జన్యు రహస్యాలను కలిగి ఉన్నాయని ఒక సంచ లనాత్మక ఆవిష్కరణ వెల్లడించినప్పుడు, ఒక హై-స్టేక్స్ మిషన్ ప్రారంభించబడుతుంది. స్కార్లెట్ జాన్సన్ చీకటి గతంతో కూడిన నో-నాన్సెన్స్ ఎక్స్ పెడిషన్ కమాండర్‌గా ఎలైట్ ఎక్స్‌ట్రాక్షన్ బృందానికి నాయకత్వం వహిస్తాడుబీ జోనాథన్ బెయిలీ తెలివైన కానీ వివాదాస్పద జన్యు శాస్త్రవేత్తగా నటించగా, మహర్షలా అలీ ఒక రహస్యమైన ఎజెం డాతో కఠినమైన మనుగడవాదిగా నటించాడు.

## మృతునికుటుంబానికి శీనన్న చేయుత



**తాండూరు జూన్ 5(జనంసాక్షి):** గురువారం యాలాల్ మండల్ దేవనూర్ గ్రామానికి చెందిన గుడ్ల పాండరి మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన యువకులద్వార ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు శీనన్న ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వేల్లడించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు శీనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దపులి ఖాసీం ,దేవనూర్ గ్రామానికి చెందిన యువనాయకులు మంతిరి వెంకటయ్య ,కిరణ్ కుమార్, ప్రవిణ్ కుమార్ ,మహమ్మద్ రఫీ, కేశాల్ తోపాటు ఉన్నారు.

### పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని

## మొక్కలను నాటిన సొంటి రెడ్డి పున్నారెడ్డి




**కుత్బుల్లాపూర్ జూన్ 5 (జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గాజులరామారం చిత్తారమ్మదేవి నగర్‌లో గల ఎస్పీ గ్లోబల్ స్కూల్లో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌పి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సొంటి రెడ్డి కొండారెడ్డి, జగద్గిరిగుట్ట సిఐ నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. అనంతరం పున్నారెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేటి చెట్లే రేపటి ప్రగతికి మెట్లు అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు నాడు తప్పకుండా మొక్కలు నాటి భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి



**కాప్రా జూన్ 5 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని కాప్రా సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ మధుసూదన్ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాప్రా సర్కిల్ ఏ.పీ.ఐ.ఐ.సీ కాలనీ గ్రౌండ్ లో సాయి సుధీర్ డిగ్రీ కాలేజ్, పిజి కాలేజ్ ఈసీఐఎల్ విద్యార్థులు కాప్రా సర్కిల్ శానిటేషన్ విభాగము సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి పౌరులుగా మన వంతు బాధ్యతను నిర్వర్తించి ప్రపంచ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని ఆవశ్యకతను తెలియజేశారు. జూట్ బ్యాగుల పేపర్ బ్యాగుల కానీ,వెదురు, స్టీల్ పాత్రల వాడ కం ద్వారా రోజువారి వాడకంలో ప్లాస్టిక్ పాత్రను తగ్గించే విషయాన్ని కాలనీవాసులకు వ్యాపారస్తులకు ప్రదర్శన ద్వారా తెలియజేశారు. 120 మైక్రాల లోపు ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని అలా విక్రయించి, వినియోగించే వారిపై పెనాల్టీ విధించనున్నట్టు తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ మధుసూదన్ రావు గారు సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్లు, రాజన్, సుధీర్, దేవేందర్ ,శ్రీనివాస్, అశోక్ మరియు ఎస్ఎఫ్ఏలు శివకృష్ణ, లక్ష్మి ,మంజుల, వసంత ,సుజాత, శిరీష ,సంజీవ, అశ్విన్ ప్రసాద్ అరవింద్, రాజకుమార్, ఇంచార్జ్ ఎస్ ఎఫ్ ఏ వరలక్ష్మి ,అంజలి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. సాయి సుధీర్ డిగ్రీ కాలేజ్ మరియు పీజీ కాలేజ్ ఎన్‌సిసి విభాగము ఏఎన్ఓ లెఫ్టినెంట్ బి.విజయ్ , వారి విద్యార్థులు పాల్గొన్నారు

# క్వాలిటీ సర్టిఫికెట్‌ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

- **ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ**

**ఖైరతాబాద్, జూన్ 05 (జనంసాక్షి) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాం చిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళ నాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో నాణ్యత హామీని పునర్ని ర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్య త పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అం తటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకే జింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెర వేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తు న్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్‌తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుం దన్నారు.

గోధుమ పిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువ లు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతిప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

### బిజెఎంసిలో చేపట్టవలసిన

## పనులపై సమీక్ష సమావేశం



**రాజేంద్రనగర్,జూన్5 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేయవలసిన పనులను సత్వరమే పూర్తి చేయాలని కమిషనర్ శరత్చంద్ర పేర్కొన్నారు. గురువారం ఆయన క్రింది స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు లబ్ధిదారులచే గ్రౌండింగ్ చేయడం అలాగే గతంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవటానికి ఆసక్తి చూపని వారి స్థానంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆదేశించారు .అలాగే రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తిగావించాలని అన్నా రు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంకానందున కార్పొరేషన్ పరిధి నం దు గల ప్రాథమిక పాఠశాల, కళాశాలలో సేవలు సోమవారం నుంచి బుధ వారం లోపు పూర్తి గావించారని త్రాగునీరు ట్యాంకులను వరుసగా మూడు రోజులు శుభ్రపరచాలని, ఎలక్ట్రికల్ లైట్లు, ఫ్యాన్లు గాని పని చేసేటట్టు చూడా లని అవసరమైతే రిపేర్ చేయవలసిందిగా కోరనున్నారు. కావున సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు శానిటరీ జవాన్లు ఇటు పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు.

### పర్యావరణ పరిరక్షణే

## ప్రధాని మోడీ ధ్యేయం : నరేందర్ గౌడ్



**శామీర్ పేట్ జూన్ 5 (జనంసాక్షి):** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరి పాలనతో మూడు చింతలపల్లి మున్సి పాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిధులు పాల్గొన్నారు. మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చావ్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చారి, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు సుధాకర్ నాయక్, కిసాన్ మోర్చా నాయకులు దయాకర్, గూగుల్ లోతు వెంకటేష్, సింగం విజయలక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, హనుమంతు, దొండ మహేష్, నాయకులు పాల్గొన్నారు.

# పచ్చనాకు'ను బతికిద్దాం.. 'ప్రాణవాయువు'ను కాపాడుకుందాం'

- ప్రకృతి తత్త్వ కవి జయరాజు



**హైదరాబాద్ జూన్ 5 (జనంసాక్షి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), టిపిఎస్ కే సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య పార్క్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాకవి, ప్రకృతి తత్త్వ కవి జయరాజు ముఖ్య అతిథిగా హాజరై మొక్క నాటి మాట్లాడారు. జయరాజు మాట్లాడుతూ 'సేవ్ ది నేచర్ – సేవ్ ది ఫ్యూచర్ ' , ప్రకృతిని కాపాడుకుంటే మన భవిష్యత్ కాపాడబడుతుంది అని, ప్రకృతి పచ్చగా ప్రశాంతంగా ఉంటేనే మానవ మనుగడ సాధ్యమని, చెట్టు లేకపోతే జంతు జాలం జీవజాలం బతికి బట్టగడుతాయి. పర్యావరణ సమతుల్యతకు చెట్టు ఆధారభూతంగా నిలుస్తుందనీ అన్నారు. అడవి సకల జనకోటికి ఆదరువుగా ఉంటది. పచ్చని అడవిని ఆదివాసి వాగ్దానం చేస్తున్నాడు. ఆదివాసి ఉన్నాడంటే అడవి పచ్చగా కళకళలాడుతుంది అని అర్థం. ఆ అడవి నేడు ప్రమాదంలో పడింది. ఆదివాసినీ అడవి నుండి తరుముతున్నారు. వారి పేగు బంధాన్ని తెంపుతున్నారు. ఆదివాసీలే అడవి రక్షకులు. అట్లాంటి ఆదివాసి అనేక వాదాల పేరుతో అనుమానంగా చూస్తూ అంతం చేయడం రాజ్యం దుర్మార్గ స్వభావాన్ని తెలియ చేస్తుంది. అందుకే ఆదివాసి అడవులు అల్లుకున్న తీగ లాంటి బంధాలు, ఆ బంధాలు తెగితే జన బతుకు బంధం తెగిపోద్దని ఆయన అన్నారు. టిఎస్ కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పచ్చనాకు ప్రగతికి తార్కాణం. చెట్టు పుట్ట మట్టి ఉంటేనే మానవులు నగరాల్లో నెనరు లేకుండా బతకగలరు. లేకుంటే కాలుష్యం మనుషులను కాటేస్తది. భవిష్యత్ పిల్లలకు మంచి ప్రకృతిని ఇచ్చే బాధ్యత ఉంది. టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విజయ్ కుమార్ మాట్లాడుతూ వారసులకు ఆస్తులు ఇచ్చినా, ఇవ్వకపోయినా ఎలాగోలా బతికేస్తారు. ఆక్సిజన్ లేకపోతే ఎలాగూ బతకలేరు. కావున మొక్కలు నాటి వారసులకు ఆక్సిజన్ ను ఆస్తులుగా ఇవ్వాలని ఆయన పిలుపు నిచ్చారు. అలాగే బహుళ జాతి మైనింగ్ కోసం అడవులను లేకుండా చేస్తున్నారు. దేశంలో 24 శాతంతో, తెలంగాణ రాష్ట్రంలో 21 శాతంతో ఉండాల్సిన అడవి కంటే తక్కువే ఉన్నాయి. అభివృద్ధి పేరుతో ధ్వంసం చేయొద్దని, కొండలు గుట్టలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావేద్, టీపీటీఎల్ఎఫ్ హైదరాబాద్ నాయకుడు సైదులు సార్, ఎస్ఎఫ్ఐ నాయకుడు సాయికిరణ్, సుందరయ్య వాకర్స్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి, ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ జూన్ 5(జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్‌లో శ్రీ లక్ష్మీ గణపతి, ఆంజనే యస్వామి, నవగ్రహ దేవతల ఆలయ 14వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెపి వివేకానంద మాట్లాడుతూ భగవంతుని పూజించడం వలన మానసిక ప్రశాంతతతో పాటు క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గుడిమెట్ల హేము లత సురేష్ రెడ్డి, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు సాయి కిరణ్, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సలహాదారులు వామన్ గుప్తా, రామలి ంగ గుప్తా, అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవిందరావు, కోశాధికారి చంద్రమౌళి గుప్త, మాధవరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## థియేటర్లలోకి సర్వైవల్ థ్రిల్లర్ జురాసిక్ వరల్డ్ రీబర్త్

**ఖైరతాబాద్, జూన్ 05 (జనంసాక్షి) :** జురాసిక్ వరల్డ్ త్రయం బిలియన్ డాలర్ల విజయం తర్వాత, ఐకానిక్ ఫ్రాంచైజీ కొత్త దిశలో తిరిగి ప్రాణం పోసుకుంది. యూనివర్సల్ పిక్చర్స్(వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ద్వారా పంపిణీ చేయబడింది) గర్వంగా జురాసిక్ వరల్డ్ రీబర్త్‌ను ప్రదర్శిస్తుంది. దార్శనికుడు గారెత్ ఎడ్వర్డ్స్(రోగ్ వన్) దర్శకత్వం వహిం చిన ఈ చిత్రం 30 ఏళ్లకు పైగా ప్రేక్షకులను ఉత్కం ఠభరితంగా చేసిన ప్రియమైన సాగా యొక్క హృదయ స్పందన పరిణామం. జురాసిక్ పార్క్ రచయి త డేవిడ్ కోప్ రాసిన ఈ సినిమాటిక్ దృశ్యంలో ప్రపంచ సూపర్ స్టార్ స్కార్లెట్ జోహన్సన్, ఎమ్మీ నామినీ జోనాథన్ బెయిలీ, రెండుసార్లు ఆస్కార్ విజేత మహర్షలా అలీ, అంతర్జాతీయ ప్రముఖులు రూపర్ట్ ఫ్రెండ్ మరియు మాన్యుయెల్ గార్సియా–రుల్ఫో వంటి పవర్‌హౌస్ తారాగణం ఉన్నారు. జూన్ 4న విడుదలై జురాసిక్ వరల్డ్ రీబర్త్ ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి దూసుకుపోతుంది. కొత్త యుగం యొక్క గర్జనకు సిద్ధంగా ఉండండి. జురా సిక్ వరల్డ్ డొమినియన్ నాటకీయ సంఘటనల తర్వాత ఐదు సంవత్సరాల తర్వాత, రీబర్త్ ప్రేక్షకులను ఒక ప్రపంచంలోకి నెట్టివేస్తుంది. స్కార్లెట్ జాన్సన్ చీకటి గతంతో కూడిన నో–నాన్సెన్స్ ఎక్స్‌పెడిషన్ కమాండర్‌గా ఎలైట్ ఎక్స్‌ట్రాక్షన్ బృందానికి నాయకత్వం వహిస్తాడు. జోనాథన్ బెయిలీ తెలివైన కానీ వివాదాస్పద జన్యు శాస్త్ర వేత్తగా నటించగా, మహర్షలా అలీ ఒక రహస్యమైన ఎజెండాతో కఠినమైన మనుగడవాదిగా నటించాడు.

## మణికొండలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యచరణ



**రాజేంద్రనగర్, జూన్5 (జనంసాక్షి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవలసిన వన మహోత్సవంలో మణికొండ పురపాలక పరిధిలో పురపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగంలో విశిష్ట సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు సేవా ప్రశంసా పత్రాలను కమీషనర్ ప్రదీప్ కుమార్ అందించారు. పురపాలక కార్యాల యం నుండి తిరుమల హిల్స్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి కమీషనర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఆ తర్వాత పందెం వాగు వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా నాలా పక్కన చెత్త ఏరివేత చేపట్టిన కమీషనర్ సిబ్బంది తదనంతరం తిరుమల హిల్స్ పార్క్ యందు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 100 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ బ్రాహ్మకుమారి సంస్థ మున్సిపాల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌టు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

**మర్పల్లి జూన్ 5 (జనంసాక్షి):** మర్పల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న యం.డి. మున్వర్ కు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించాడు. 2018 బ్యాక్ కు చెందిన మునుగోడు సుదీర్ఘకాలం వికారాబాద్ మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని మర్పల్లి ఎస్సై సురేష్ అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ నుండి రిలీవ్ అయ్యాడు. ఈ సందర్భంగా ఆయనకు తోటి సిబ్బంది శాలువాతో సత్కరించి పూలమాల వేసి వీడ్కోలు పలికిన హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, ఎల్లయ్య, శ్రీనివాస్, సంతోష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్పల్లి జూన్ 5 (జనంసాక్షి):** మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన ముప్పారం గోపాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపాడు. పంపిన ఆర్థిక సహాయాన్ని గురువారం పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి, జోగిని రచ్చయ్య, మొగలిగుండ్ల శంకరయ్య, చపాలి నాగేష్, శ్రీనివాస్, బోయిని మనోహర్, అనిల్, గోపాల్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి



**యాచారం, జూన్ 5 (జనంసాక్షి):** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన కొమ్ము సరోజ మృతి చెందడంతో..స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న నందివనపర్తి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.అలాగే మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు..

## గ్రామపంచాయతీలను బోపేతం చేయడంలో ఎన్ఐఆర్డిపిఆర్ పాత్ర కీలకం

**రాజేంద్రనగర్,జూన్5(జనంసాక్షి):** బీహార్ ముఖియాలకు శిక్షణ ఎక్స్‌పోజర్ విజిట్‌ను ఎన్ఐఆర్డిపిఆర్ ప్రారంభించింది. గ్రామ పంచాయతీ అధ్యక్షులు 4 పంచాయతీ కార్యదర్శులతో పాటు బీహార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ నుండి మొత్తం 124 మంది 3 యువ నిపుణుల కోసం మూడు రోజుల శిక్షణ ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమాన్ని గర్వంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని గురువారం హైదరాబాద్ క్యాం పస్‌లో అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ అంజన్ కుమార్ భంజా ప్రారంభి ంచారు. భారతదేశం అంతటా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడంలో ఎన్ఐఆర్డిపిఆర్ పాత్ర కీలమని, నిరంతర శిక్షణ ఇ–ఎనేబుల్మెంట్, శిక్షణ మా డ్యూళ్ల అభివృద్ధి, ఇగ్రామ్ ప్రశిక్షన్, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జిపిడిపి మార్గదర్శకాలు మార్పుకు ఉత్ప్రేరకంగా వార్డు సభ్యుల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు వంటి సంస్థ యొక్క పరివర్తనాత్మక కార్యక్రమాలను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్నదురై, డాక్టర్ ప్రత్యూస్న పట్నాయక్, డాక్టర్ అరుణ జయమణి, అజిత్ కుమార్ సింగ్, తెలంగాణలోని కర్తాల్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జి.లక్ష్మీ నర్సింహ రెడ్డి, వంటి ప్రముఖ అధ్యాపకులు హాజరయ్యారు.

## ఘనంగా కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చంపాపేట్ జూన్ 5 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి గారి సోదరుడు యనమల కొండల్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి గారు , చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేక్‌కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మద్ది చైతన్య రెడ్డి మన కింద యూనిస్ అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన



**శంకర్పల్లి జూన్ 05 (జనంసాక్షి):** శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన లభిస్తోందని తహసిల్దార్ సురేందర్ ఉప తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు.శంకర్ పల్లి మండలంలోని పర్వేద గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ సురేందర్‌కు రైతులు భూ సమస్యలను వివరించారు.పర్వేదలో 24 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. చెందిప్ప గ్రామంలో ఉప తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 27 ఫిర్యాదులు అందగా ఒక ఫిర్యాదును అప్పటికప్పుడే పరిష్కరించినట్టు తెలిపారు.పట్టాదారు పాస్ పుస్తకంలో కులం పేరు తప్పుగా ఉండడంతో సరిచేయాలని రైతు ఫిర్యాదు చేయడంతో వెంటనే సరి చేస్తూ అధికారిక ధ్రువీకరణ పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో భూ సంబంధమైన సమస్యల పరిష్కారం కోసం రైతులు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందిస్తున్నట్లు తెలిపారు. మిగతా ఫిర్యాదులకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపి పరిష్కారం నిమిత్తం ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు.